मन की बात 100

MANN KI BAAT 100

# మన్ కీ బాత్

వాల్.4



# MANN KI BAAT

## VOL.4

Script Writers
Sarda Mohan and Shashi Mukherjee

Illustrations and Cover Art
Dilip Kadam

Assistant Artist
Ravindra Mokate

Layout Artist
Tarangini Mukherjee

Edited and Produced by
Amar Chitra Katha

Published by
Amar Chitra Katha Pvt. Ltd

**TELUGU**

ISBN – 978-81-19596-10-2

Amar Chitra Katha Pvt. Ltd, July 2023

© Ministry of Culture, Govt of India, July 2023
All rights reserved. This book is sold subject to the condition that the publication may not be reproduced, stored in a retrieval system (including but not limited to computers, disks, external drives, electronic or digital devices, e-readers, websites), or transmitted in any form or by any means (including but not limited to cyclostyling, photocopying, docutech or other reprographic reproductions, mechanical, recording, electronic, digital versions) without the prior written permission of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition being imposed on the subsequent purchaser.

You can now get ACK stories as part of your classroom with ACK Learn, a unique learning platform that brings these stories to your school with a range of workshops. Find out more at www.acklearn.com or write to us at acklearn@ack-media.com.



ఇతరులకు ఉపయోగపడే పని చేయడం మొదలుపెట్టడానికి, ప్రత్యేకమైన వయసు లేదా సమయం లేదా చోటు అవసరం లేదు. ఉపయోగపడేలా ఉండాలన్న స్ఫూర్తి మన లోపలి నుంచి రావాలి. ఒక చిన్న గొంతు మనం ఏం చేయాలో మనకు చెప్తుంది. కానీ ఇంకో పెద్ద గొంతు అలాంటి వాటికి సమయం లేదనో డబ్బు లేదనో లేదా మీరు మరీ చిన్నవాళ్ళనో లేక పెద్దవాళ్ళనో చెప్తుంది.

ఈ కామిక్‌లో, మీరు వాళ్ళ చిన్న గొంతులను విని ఎన్నో గొప్ప పనులను చేసిన వాళ్ళ గురించి మీరు చదువుతారు.

చంపా దేవి, ఒక బడిలో మధ్యాహ్న భోజన విభాగంలో పని చేసే ఒక వ్యక్తి, తను వాళ్ళ ఊరిలో వారికి కంపోస్ట్ చేయడం మరియు కాలుష్యాన్ని తగ్గించడం నేర్పింది.

రాధిక శాస్త్రి, ఒక కేఫ్ యజమాని, మనుషులు మరియు జంతువుల కోసం ఆటో అంబులెన్స్‌లను ప్రారంభించారు, ఎందుకంటే సాధారణ అంబులెన్స్‌లకు ఆ రోడ్లు చాలా ఇరుకైనవి.

రాధిక శాస్త్రి, ఒక కేఫ్ యజమాని, మనుషులు మరియు జంతువుల కోసం ఆటో అంబులెన్స్‌లను ప్రారంభించారు, ఎందుకంటే సాధారణ అంబులెన్స్‌లకు ఆ రోడ్లు చాలా ఇరుకైనవి.

ఇంకా చాలా మంది, సులువైన దారిని ఎంచుకోకుండా వేరే వాళ్ళు నడవని దారిలో నడిచి, దాని ద్వారా వారు తమ తోటి మనుషులకు, జంతువులకు మరియు పర్యావరణానికి ఉపయోగకరంగా ఏదైనా చేయగలిగారు.

# కంటెంట్స్


| | | |
|---|---|---|
| 1 | చంపా దేవి | 3 |
| 2 | రామ్వీర్ తన్వర్ | 6 |
| 3 | ఓం ప్రకాష్ సింగ్ | 9 |
| 4 | రాధికా శాస్త్రి | 11 |
| 5 | చింతల వెంకట్ రెడ్డి | 13 |
| 6 | సందీప్ కుమార్ బద్ర | 16 |
| 7 | సురేష్ మరియు మైథిలి | 18 |
| 8 | దీప్మాలా పాండే | 21 |
| 9 | శ్రీమన్ నారాయణన్ | 24 |
| 10 | డాక్టర్ కూరెళ్ల విట్టలాచార్య | 27 |
| 11 | రాహుల్ మహారాణా | 30 |

# చంపా దేవి




*పాఠశాల పిల్లలకు వండిపెట్టే ప్రభుత్వ పాఠశాల భోజన కార్యక్రమ కార్మికులు


మీరు కూరగాయల తొక్కలు, ఆకులు ఇంకా మిగిలిపోయిన ఆహారాన్ని ప్రత్యేక డబ్బాలో ఎందుకు సేకరించకూడదు? కొంతకాలానికి అది కంపోస్ట్‌గా మారుతుంది, ఇది మీ కూరగాయల తోటకు మంచిది.
నిజంగానా? ఆ పొగ మమ్మల్ని బాగా ఇబ్బంది పెడుతోంది. మీరు మాకు నేర్పిస్తారా?
తప్పకుండా
చంపా దేవి నుండి నేర్చుకోవాలని ఇతర మహిళలు కూడా అనుకున్నారు. కొంతకాలానికి -
ఈ గొయ్యిలో మేము వంటగది స్క్రాప్లు, పొడి ఆకులు మరియు గడ్డిని పొరలుగా ఉంచుతాము. ఒక పొర తడి చెత్త మరియు ఒక పొర పొడి చెత్త.
చంపా దేవి గ్రామంలోని మహిళలకు కంపోస్ట్ చేయడం మరియు వ్యర్థాలను కాల్చడాన్ని ఎలా నివారించాలో నేర్పించారు.
కొంతకాలానికి, తను వారికి చెత్తను వేరు చేయడానికి ఎరుపు మరియు ఆకు పచ్చ బుట్టలను అందించింది.
వంటింటి చెత్తను గ్రీన్ బిన్‌లో, పొడి చెత్తను రెడ్ బిన్‌లో వేయండి. గ్రీన్ బిన్ నిండిన తర్వాత మీరు చెత్తను గుంతలో వేయచ్చు.
పిల్లలు చెత్తను వేరు చేయడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు.


కొంతకాలానికి, ఆడవాళ్లు రంగుల చెత్త బుట్టలను ఊరిలోని ప్రతి ఇంటికి పంచి పెట్టారు. మరియు ఇప్పుడు మరిన్ని రకాల చెత్త కోసం ఎక్కువ రంగులు వచ్చాయి.
పేపర్, గ్లాస్ ఇంకా మెటల్ వేస్ట్ కోసం నీలం రంగు చెత్త బుట్టని వాడండి. వాటిని మళ్ళీ వాడచ్చు లేదా రీసైకిల్ చేయచ్చు.
బాటిల్స్ ఇంకా బ్యాగ్స్ లాంటి ప్లాస్టిక్ వస్తువులను పసుపు పచ్చ రంగు చెత్తబుట్టలో పెట్టండి.
కొన్ని వారాల తర్వాత -
మొక్కలు నాటడానికి మనందరం ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉంది.
ఎన్ని చెట్లు ఉంటే, అంత స్వచ్ఛమైన గాలి!
చంపా దేవి చేసే పని గురించి పక్క గ్రామాలకు వ్యాపించింది.
మీ ఊరి రూపురేఖలే మార్చావు చంపా దేవి! మాకు కూడా నేర్పించవా.
తప్పకుండా! మన కోసం మన పిల్లల కోసం మన ఊళ్ళని పరిశుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచాలి.
మూడు సంవత్సరాల తరువాత, పిఎం మోడీ తన రేడియో కార్యక్రమం మన్ కీ బాత్లో చంపా దేవి ప్రయత్నాలను గుర్తించి, గ్రామం మొత్తాన్ని ఆనందపరిచారు.
చంపా దేవి వందలాది చెట్లను నాటారు మరియు పూర్తి కృషితో పచ్చదనంతో కూడిన గ్రామాన్ని సృష్టించారు
పచ్చని మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించడంలో మరింత మంది తనతో కలిసి ఉంటారని చంపా దేవి ఆశిస్తున్నారు

# రామ్వీర్ తన్వర్



నాయర్ సర్ తన విద్యార్థులను వలస పక్షులను చూపించడానికి దగ్గర్లో ఉన్న సరస్సు వద్దకు తీసుకెళ్లారు, కానీ -
అరెరే! సరస్సు పరిస్థితి చూడండి!
అక్కడ నీళ్ళే లేవు సార్.
దీంతో ఆ చోటు చెత్తతో కుళ్లిపోయి అక్కడ దుర్వాసన రావడం మొదలయింది.
పదండి, దీని బదులు మనం పార్క్కు వెళదాం. మీకు స్ఫూర్తిని ఇచ్చే ఒక కథను చెప్తాను.
ఆ కథ ఇంకో మురికి సరస్సు గురించా?
ఈ కథ మురికితో నిండిపోయి జీవం లేకుండా పోయిన 80 సరస్సుల గురించి, కానీ ఇప్పుడు పునరుద్ధరించబడ్డాయి.
రామ్వీర్ తన్వర్ ఎప్పుడూ స్కూల్ అయిపోయిన తర్వాత త్వరగా లంచ్ ముగించేలా చూసుకునేవాడు.
రామ్వీర్, నిదానంగా తిను లేదా గొంతులో అడ్డం పడుతుంది!
సరే అమ్మా!


ఆ కుర్రాడు ప్యాంటుకు మంటలు అంటుకున్నట్లు నడుస్తున్నాడు.
కానీ అతన్ని పరిగెత్తించేది నిప్పు కాదు. నీరు.
అది నిజమే. ప్రతిరోజూ, రామ్‌వీర్ తన ఇంటి దగ్గర ఉన్న సరస్సు దగ్గరకు పశువుల మందను మేపడానికి తీసుకువెళ్ళేవాడు.
రోజులో ఇదే సరైన సమయం. ఆవులకు మంచి గడ్డి దొరుకుతుంది ఇంకా నాకు కూడా చూడటానికి అదిరిపోయే వ్యూ దొరుకుతుంది.
రామ్వీర్ నీటి అలల పైన వీచే గాలిని చూస్తూ గంటలు గడిపేవాడు.
సంవత్సరాలు గడిచాయి మరియు రామ్వీర్ మెకానికల్ ఇంజనీరింగ్ చదవడానికి నగరానికి బయలుదేరాడు. కానీ అతను ఇంటికి వెళ్ళిన ప్రతిసారీ -
ఇళ్లు కట్టుకోవడానికి ఒకదాని తర్వాతఇంకొక సరస్సును నింపుతున్నారు. ఇక్కడ చుట్టుపక్కల చెట్లే లేవు.
అవును, బాబు. వాళ్ళు మన గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని అంటున్నారు.
దాని గురించి తన స్నేహితులు, క్లాస్మేట్స్తో మాట్లాడాడు.
ఈ అభివృద్ధి దాదాను మార్చేసింది. గ్రేటర్ నోయిడా ఇప్పుడు రద్దీగా ఉండే పట్టణ ప్రాంతంగా మారుతోంది.
మనందరం కలిసి దాని కోసం ఏదైనా చేయాలి.
అదృష్టవశాత్తూ, వారి కళాశాల పర్యావరణం కోసం పనిచేసే కార్యక్రమాలలో చేరడానికి వారికి అవకాశం ఇచ్చింది.
ఇదే మనకున్న అవకాశం. మన నీటి వనరులను రక్షించుకోవాల్సిన అవసరం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు మనం ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తాము
నేను కూడా చేరతాను!
నేను కూడా!



రామ్వీర్ 'జల్ చౌపాల్'* అనే ఒక బృందాన్ని ఏర్పాటు చేశాడు - మరియు అతని స్నేహితులతో కలిసి గ్రామస్థులతో సాధారణంగా మాట్లాడటం మొదలుపెట్టారు.
బాబూజీ, మన సరస్సులను మనం కాపాడుకోవాలి, లేదంటే బిల్డర్లు తమ చేతుల్లోకి తీసుకుంటారు.
నువ్వు చెప్పింది నిజమే బాబు. ఏం చేయాలో మాకు చెప్పు.
రామ్వీర్కు పెద్ద కంపెనీలో మంచి ఉద్యోగం ఉన్నా, దాన్ని రెండేళ్లలో వదిలేసాడు.
నేను చేయాల్సిన ఒక పెద్ద మిషన్ ఉంది. అర్బన్ డ్రైనేజీని సరస్సులకు అనుసంధానం చేసే విధానంలో సమస్య ఉంది. మురుగునీరు, చెత్త అంతా సరస్సుల్లో కలుస్తోంది.
2018లో, రామ్వీర్ 'సే ఎర్త్' అనే ఒక ఎన్‌జీఓ మొదలుపెట్టారు, అది నీటి వనరులను పునరుద్ధరించడానికి మరియు పట్టణ ప్రాంతాల్లో అడవులను సృష్టించడానికి పనిచేస్తుంది.
సరస్సులలోని చెత్త పొరలుగా ఏర్పడుతుంది. ఈ పొరలను ఒక్కొక్కటిగా తొలగించి, నీటి సహజ ప్రవాహం మళ్ళీ మొదలయ్యేలా చేసి, పరిసరాలను చెట్లతో నాటాలి.
ఆరు సంవత్సరాలలో, రామ్వీర్ యొక్క ఎన్జీఓ 80 సరస్సులకు మళ్ళీ జీవం పోసింది ఇంకా ఆరు రాష్ట్రాలలో 4 పట్టణ అడవులను తయారు చేసింది.
ఇక్కడికి వచ్చే నీటి పక్షులను సరస్సు చుట్టూ తిరిగే వారిని చూసినప్పుడు, నాకు మంచి అనుభూతి కలుగుతుంది.
ప్రజలు రామ్వీర్ను 'పాండ్ మ్యాన్ ఆఫ్ ఇండియా ' అని పిలుస్తారు. ఆయన కృషిని ప్రధాని గుర్తించి, ప్రశంసించారు


*కమ్యూనిటీ ఫర్ వాటర్

# ఓం ప్రకాష్ సింగ్




* గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాలకు ప్రభుత్వ సేవలను అందించడానికి భౌతిక కార్యాలయాలు




*హిందీలో బాబాయ్ అని అర్థం

^గ్రామీణ తల్లి మరియు పిల్లల సంరక్షణ కేంద్రం

# రాధిక శాస్త్రి


10వ తరగతి చదువుతున్న బాలుడిని అంబులెన్స్లో ఆసుపత్రికి తీసుకెళ్తుంటే చూస్తూ పిల్లలంతా పాఠశాల ముందు గుమిగూడారు.
పాపం రాల్! క్రికెట్ ఆడుతున్నప్పుడు అతను తన కాలు మడతపడినట్టుంది.
అది ఫ్రాక్చర్ అవ్వచ్చు అంటున్నారు. సరేలే, అంబులెన్స్ అతన్ని త్వరలో ఆసుపత్రికి తీసుకువెళుతుంది.
అవును, అతను ఐదు నిమిషాల్లో అక్కడకు వస్తాడు. కానీ సమయానికి అంబులెన్స్ పేషెంట్‌ను చేరుకోకపోతే ఏమయ్యేది? కూనూర్‌లో రాధిక శాస్త్రి ఎదురుకున్న సమస్య అదే.
రాధిక శాస్త్రి బెంగళూరులో 30 ఏళ్లు పనిచేశారు. ఇప్పుడు ఆమె కోనూర్లో ఒక కేఫ్ను తెరిచారు.
వెజ్ కేఫ్ నడవదని ప్రజలు నాతో అంటుంటారు. కానీ అది నడుస్తుందని నేను నమ్ముతున్నాను.
కేఫ్ డైమ్ తనకంటూ తిరుగులేని కీర్తిని సంపాదించుకుంది, రాధిక ఆలోచనలు ఇతర సమస్యల వైపు మళ్ళాయి.
ఆ అంబులెన్స్ ఇరుకైన దారిలో పైకి వెళ్ళలేదు. వాళ్ళు పేషేంట్ను అంత కిందికి తీసుకురావాలి!




*నీలగిరిలో నివసించే ఒక తెగ

# చింతల వెంకట్ రెడ్డి



విద్యార్థులు విరామం తర్వాత తిరిగి తరగతికి వచ్చారు.
సోనల్, నువ్వు ఆడుకోవడానికి ఎందుకు రాలేదు?
నేను చదువుకుంటున్నాను.
సార్, సోనల్ ఎప్పుడూ ఎండలో ఆడుకోవడానికి బయటకు రాదు.
విటమిన్ డి పొందడానికి ఎండలో ఉండటమే ఏకైక దారి అని నేను విన్నాను.
సుజిత్, . విటమిన్ డి పాల ఉత్పత్తులలో కూడా ఉంటుంది. చింతల వెంకట్ రెడ్డి విటమిన్ డితో మొక్కలను పెంచడానికి ఒక వినూత్న మార్గాన్ని కనిపెట్టారు.
2017లో తెలంగాణకు చెందిన చింతల వెంకట్ రెడ్డి అనే రైతు వైద్యుడైన తన స్నేహితుడితో మాట్లాడుతున్నాడు.
రెడ్డి, నువ్వు చాలా అదృష్టవంతుడివి నువ్వు రైతువి కాబట్టి ప్రతిరోజూ తగినంత ఎండ నీకు లభిస్తుంది.
ఎందుకని?
ఈ రోజుల్లో నా యువ రోగులలో చాలామందికి విటమిన్ డి లోపం ఉంది. అందరూ ఇంటి లోపల పని చేసుకుంటూ ఎండలో ఉండకుండా చాలా బిజీగా ఉన్నారు.
అది మంచిది కాదు!
అవును, విటమిన్ డి ఎముకలు మరియు కండరాల ఆరోగ్యాన్ని నియంత్రిస్తుంది మరియు అది లేకపోవడం వల్ల అలసట, బలహీనమైన రోగనిరోధక శక్తి ఇంకా డిప్రెషన్ వంటివి వస్తాయి.
ఆ సంభాషణ రెడ్డి మనసుపై తీవ్ర ప్రభావం చూపింది.
విటమిన్ డి లోపం వల్ల యువత అనారోగ్యానికి గురికావడం తీవ్రమైన సమస్య. దాని గురించి ఏదో ఒకటి చేయాలి.


ఒకరోజు తన పొలంలో ఉండగా, రెడ్డికి ఒక ఆలోచన వచ్చింది.
మొక్కలు తమ ఆహారం కోసం ఫోటోసింథేసిస్ చేయగలిగితే, అవి సూర్యుడి నుండి విటమిన్ డిని ఉత్పత్తి ఎందుకు చేయలేవు?
రెడ్డి తన పొలంలో ప్రయోగాలు చేయడం ప్రారంభించాడు.
విటమిన్ ఎ మరియు సి ఉత్పత్తి చేయగల మొక్కలు ఉన్నాయి, అవి విటమిన్ డిని కూడా ఉత్పత్తి చేయగలవో చూద్దాం.
రెడ్డి తన ప్రయోగాల కోసం బియ్యం మరియు గోధుమలతో మూడు బెడ్స్ తయారుచేసాడు.
ఒక బెడ్లో, తను గుడ్లు, నెయ్యి ఇంకా చీజ్ లాంటి జంతు ఉత్పత్తులు యాడ్ చేసాడు.
మొక్కలు వీటి నుండి పోషకాలను గ్రహిస్తాయనే అనుకుంటున్నాను.
రెండవ దాంట్లో, తను విటమిన్ డి ట్యాబులెట్లను యాడ్ చేసాడు.
మూడవ దాంట్లో, తను క్యారెట్లు, చిలగడదుంపలు ఇంకా మొక్కజొన్న పిండిని యాడ్ చేసాడు.




*అంతర్జాతీయ యూనిట్లు

^CVR (చింతల వెంకట్ రెడ్డి) మట్టి టెక్నిక్ అని పిలుస్తారు

** ఫెర్టిలిటీని మెరుగుపరచడానికి నేల పై పొరను మార్చే సాంకేతికత

# సందీప్ కుమార్ బద్రా




* పుస్తకాలు మరియు వార్తాపత్రికలను సేకరించే స్క్రాప్ కలెక్టర్




*హిందీలో వదిన అని అర్థం

^హిందీలో బాబాయ్ అని అర్థం

# సురేష్ మరియు మైథిలి




* ఐస్ మీద సిరప్ వేసి ఇచ్చే ఒక తినుబండారం




* ప్రొడక్ట్ కోసం ఉపయోగించే పదం

^వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ఒక ప్రభుత్వ పథకం


సురేష్ ఇంకా మైథిలి కలిసి భూమి ఆగ్రో వెంచర్స్ పేరుతో ఓ చిన్న వెంచర్ను మొదలుపెట్టారు.
కొంతకాలానికి, పని చేసే వాళ్ళు కూడా వచ్చారు. వాళ్ళు అదనపు ప్రాడక్టులను చేయడం మొదలుపెట్టగలిగారు.
వినూత్నమైన ప్రాడక్టులకు త్వరలో అధిక డిమాండ్ ఏర్పడింది.
ఈ ప్లేట్లను మైక్రోవేవ్ ఓవెన్లో ఉంచవచ్చు.
అద్భుతం!
ఈ చెప్పులు పూర్తిగా బయోడిగ్రేడబుల్ అంటే నేను నమ్మలేకపోతున్నాను. ప్లాస్టిక్ ఇంకా తోలుకు ఎంత అద్భుతమైన ప్రత్యామ్నాయో!
ఇప్పుడు, సురేష్ ఇంకా మైథిలి యొక్క వెంచర్ అదిరిపొయ్యే విజయాన్ని సాధించింది, ఉత్పత్తులు అంతర్జాతీయంగా ఎక్స్పోర్ట్ అవుతున్నాయి.
This is an artist's interpretation of the map and does not claim to be accurate.
తన రేడియో కార్యక్రమంలో, ప్రధానమంత్రి దంపతులను ప్రశంసించారు మరియు స్వదేశీ, స్థిరమైన ప్రాడక్టులను కొనమని పౌరులను ప్రోత్సహించారు.

# దీప్మాలా పాండే




*ఉత్తర్ ప్రదేశ్లోని ఒక పట్టణం


ఈ బాబు ఎప్పుడూ నీతోనే ఎందుకు ఉంటాడు? అతను క్లాసులో ఉండకూడదా?
అతను ఇప్పుడిప్పుడే పాఠశాల వాతావరణానికి అలవాటు పడుతున్నాడు. మనం ఓపికగా ఉండాలి.
దీప్మాలా అన్మోల్తో సైన్ భాషలో కమ్యూనికేట్ చేసేది...
శుభోదయం
అన్మోల్ కూడా తిరిగి కమ్యూనికేట్ చేయడం మొదలుపెట్టాడు.
చివరికి, అతను ఇతర విద్యార్థులతో కలిసి చదువుకుంటూ తరగతిలో కూర్చున్నాడు.
అన్మోల్కు ప్రభుత్వ స్కాలర్షిప్ లభించడం గర్వించదగ్గ విషయం.
సాధారణంగా వికలాంగ పిల్లల తల్లిదండ్రులు వారి తరపున ఫారమ్పైన సంతకం చేస్తారు కానీ అన్మోల్ దానిపైన తానే సంతకం చేస్తాడు!
నా కొడుకుకు తన పైన నమ్మకం బాగా పెరిగి, ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు.




*వికలాంగుల హక్కు చట్టం

# శ్రీమన్ నారాయణన్




*కేరళలోని జిల్లా

^ మలయాళంలో అన్నయ్య




*జీవనాలను రక్షించే నీటి కోసం మట్టి కుండ.


అతను వందలాది మొక్కలు కొనడం మొదలుపెట్టాడు, తర్వాత -
సరోజిని అమ్మా, కొన్ని మొక్కలు తీసుకుని మీ ఇంటి చుట్టూ నాటండి.
నేను కూడా కొన్ని తీసుకోవచ్చా? నాకు సపోటా నారు కనబడుతోంది.
వెంటనే ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లి మొక్కలు పంపిణీ చేయడం మొదలుపెట్టారు.
నారాయణన్, మీరు నిజంగా పర్యావరణం కోసం ఆలోచించేవారు. అయితే ఈ మొక్కలన్నింటికీ మీరు ఎలా డబ్బులు సమకూరుస్తున్నారు?
నా ముగ్గురు పిల్లలు స్థిరపడి సంతోషంగా ఉన్నారు. ఇప్పుడు నా సంపాదన అంతా దీనికే అంకితం చేస్తున్నాను.
నారాయణన్ 15 లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేసి తన జిల్లా వ్యాప్తంగా 50,000 మొక్కలు పంపిణీ చేశారు
తర్వాతి ఎండాకాలంలో -
మీ మొక్కల పంపిణీ కార్యక్రమం మళ్ళీ మొదలుపెట్టారా ?
అవును, నేను ఇప్పటికే 10,000 మట్టి కుండలను ఆర్డర్ చేసాను. వాటిని పంచడంలో మీరు నాకు సహాయం చేస్తారా?
తప్పకుండా ! మనం వాటిని జనం ఉండే ప్రదేశాల్లో ఇంకా పాఠశాలలు మరియు కళాశాలలలో కూడా పంచుదాం.
కుండలు అయిపోయాక, నారాయణన్ ఇంకా ఎక్కువ ఆర్డర్ చేసారు.
తర్వాత మూడేళ్లలో నారాయణన్ దాదాపు లక్ష మట్టి కుండలను ఉచితంగా పంచిపెట్టారు.
ఇప్పుడు విధ్వంసం అవుతున్న పర్యావరణాన్ని పక్కకి వదిలేసి నేను నా భవిష్యత్తు కోసం డబ్బు దాచాలనుకోవట్లేదు.
మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించే నారాయణన్కు తాను చేసిన పనికి ఇటీవల ఎస్.కె. పొట్టెక్కట్ అవార్డు మరియు వృక్ష మిత్ర అవార్డు లభించాయి.

# డాక్టర్ కూరెళ్ల విట్టలాచార్య




*తెలంగాణలోని ఒక గ్రామం

^భూస్వాములు


....వాటిని రాత్రంతా చదివి...
...పొద్దున్న కల్లా అయిపోచేసేవాడు...
మీ పుస్తకం.
అప్పుడే చదివేసావా?
తను బడికి కూడా వెళ్ళేవాడు.
కొంతకాలానికి, తాను కాలేజీ పూర్తి చేసి, తెలుగు టీచ్ చేయడం పాదలుపెట్టాడు. తరత తన పీహెచ్.డీ పూర్తి చేసి ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ అయ్యారు. ఇప్పుడు తను ఎన్నో పుస్తకాలు కొనుక్కోగలరు .
కూరెళ్ల తెలుగులో 22 పుస్తకాలు రాశారు.
1993లో, తాను రిటైర్ అయ్యి, వాళ్ళ వూరికి తిరిగి వెళ్లారు.
ఇప్పుడు నాకు కావాల్సిన లైబ్రరీని నేను కట్టచ్చు. నాకు లేని సౌకర్యాలు ఇప్పుడు ఈ పిల్లలకు ఉంటాయి.
దానికి కొన్ని సంవత్సరాలు పట్టింది, కానీ 2014లో -
మీరు ఏం చేస్తున్నారు ప్రిన్సిపాల్ సార్?
నేను దాచుకున్న డబ్బులను నా ఇంట్లో ఒక పెద్ద హాల్ నిర్మించడానికి వాడుకుంటున్నాను.


కొంతకాలానికి -
నా ఇంటిలో ఒక భాగం ఇప్పుడ చదువుకోవాలనే వాళ్ళ కోసం అంకితం చేయబడిన లైబ్రరీ. నా 5,000 పుస్తకాలు ఇక్కడ ఉచితంగా లభిస్తాయి. ఎవరైనా తమ పుస్తకాలను విరాళంగా ఇవ్వాలనుకుంటే, నేను కృతజ్ఞుడను.
WELCOME
రచయితలు, కవులు, విద్యార్థులు స్పందించారు. వెంటనే 5,000 పుస్తకాలు 2,00,000కి పెరిగాయి! వీటిలో చాలా అరుదైన పుస్తకాలు కూడా ఉన్నాయి.
మాకు మరింత స్థలం కావాలి! నేను పెద్ద లైబ్రరీని నిర్మించాలి
కూరెళ్ల మొదటి అంతస్తును లైబ్రరీగా మార్చారు. 'ఆచార్య కూరెళ్ల గ్రంథాలయం' ఇప్పుడు విజ్ఞాన ఖజానాగా మారింది.
నా లైబ్రరీలోని సమాచారం ఆధారంగా ఇప్పటివరకు ఎనిమిది మంది స్కాలర్లు తమ పిహెచ్డిలను పొందారు.
తెలుగు భాషకు చేసిన కృషికి గాను డాక్టర్ కూరెళ్ల విట్టలాచార్యకు 2019లో దాశరథి అవార్డు లభించింది. మన్ కీ బాత్‌లో కూడా ప్రధాన మంత్రి మోడీ అతని గురించి ప్రస్తావించారు.
నా లైబ్రరీ గ్రామీణ గ్రంథాలయాలను ఏర్పాటు చేయడానికి ఇతరులను ప్రేరేపించడం నాకు చాలా సంతోషాన్నిస్తుంది. పిల్లలు లోపల ఉన్నారని దీని అర్థం అంటే చిన్న పల్లెల్లోని పిల్లలు సదుపాయాల కొరతతో బాధపడరు.


రాహుల్ మహారాణా
నువ్వు ఏం చేస్తున్నావ్?
శుభ్రం చేస్తున్నా. మనం ఇక్కడ ఆడుకోవాలి కానీ ఇక్కడ చెత్త ఉంది...
నేను కూడా సాయం చేస్తాను.
కాసేపటి తర్వాత -
మీ పాఠశాలను శుభ్రంగా ఉంచేందుకు మీరు కృషి చేయడం చాలా ఆనందంగా ఉంది. మీరందరూ రాహుల్ మహారాణా లాంటి వారే, తను తనస్నేహితులతో కలిసి బీచ్ మొత్తాన్ని శుభ్రం చేసాడు.
22 ఏళ్ల రాహుల్ మహారాణా అస్తరంగ బీచ్*కి వెళ్ళినప్పుడు ఇదంతా మొదలైంది.
ఈ చోటు చాలా అందంగా ఉండేది!
ఇప్పుడు ఇది చాలా మురికిగా మారింది.
బీచ్కు ఆనుకుని ఉన్న మ్యాన్గ్రూవ్ అడవుల పరిస్థితి అధ్వానంగా ఉంది.
నీళ్లు చెత్తలో ఇరుక్కునిపోయాయి!

* ఒరిస్సాలో ఒక బీచ్


ఈ బాటిల్‌లో ఎన్నో పొరల మట్టి ఉంది! చాలా కాలంగా చెత్త పేరుకుపోయి ఉన్నట్టుంది.
ఒడ్డున ఉండే వాళ్ళు దానిని నదిలోకి విసిరివేస్తారు.
మ్యాన్గ్రూవ్స్ అనేవి మన ఏకోసిస్టంలో ఒక ముఖ్య భాగం పైగా నేలను సముద్రం నుంచి కాపాడుతుంది! వాటిని జాగ్రత్తగా చూసుకోవాలి.
ఒక బస్తాతో ఇంకా ఆశయంతో...
....రాహుల్ ఆదివారాలు అస్తరగంగాలో గడపడం మొదలుపెట్టాడు


అతని ప్రయత్నాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. 8 జనవరి, 2022న, అతను తన మొదటి క్లీన్-అప్ డ్రైవ్ను నిర్వహించాడు, ఇందులో చాలా మంది వాలంటీర్లు పాల్గొన్నారు.
మీ అందరి కృషికి ధన్యవాదాలు! ఈరోజు మనం ఒక మంచి పని చేసాం.
హుర్రే!
రాహుల్, ఇప్పుడు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నా, తన లక్ష్యానికి కట్టుబడి ఉన్నాడు.
ఈ క్లీన్-అప్ ప్రాజెక్ట్లను చేయడానికి సమయం ఇంకా డబ్బును సమకూర్చడం కష్టం కాదా?
నా సంపాదనలో చాలా శాతం దానికే ఖర్చు చేస్తాను. మార్పును తీసుకొచ్చినప్పుడు గొప్పగా అనిపిస్తుంది. నా తల్లిదండ్రులు కూడా నాకు సహకరిస్తారు.
రాహుల్ వెట్ల్యాండ్ రెస్టోరేషన్కు ఎడ్వకేట్ కూడా.
మేము ఈ మ్యాన్గ్రూవ్ చెట్లను నాటుతున్నందుకు సంతోషంగా ఉంది
అవి పూర్తిగా పెరిగినప్పుడు, అవి బయోడైవర్సిటీలో నిండిపోయి కోస్టల్ లైన్ను రక్షిస్తాయి.
ఇప్పటికే రాహుల్ 2,250 కిలోల చెత్తను క్లియర్ చేసాడు.
జనం చెత్తవేయడం ఆపకపోతే, ఆ సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతీఒక్కరు వాళ్ళ వంతు కృషి చేస్తే, అది తప్పకుండా మెరుగవుతుంది.



# మన్ కీ బాత్

## వాల్.4

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి రేడియో షో, మన్ కీ బాత్, మన మధ్య నివసించే రోజువారీ హీరోలను ఛాంపియన్‌గా చేస్తుంది. విశాలమైన హృదయాలు మరియు అచంచలమైన సంకల్పాలతో, మార్పును తెచ్చిన వ్యక్తులు వీరే.

సమగ్ర టీచింగ్ పద్ధతుల కోసం కృషి చేసిన వ్యక్తి అయిన పాఠశాల ప్రిన్సిపాల్ దీప్‌మాలా పాండేని కలవండి. ఆవిడ 'వన్ టీచర్, వన్ కాల్' కార్యక్రమం, నెమ్మదిగా కానీ ఖచ్చితంగా, వికలాంగ విద్యార్థులకు ఇతర పిల్లలతో సమానమైన విద్యను పొందడంలో సహాయపడుతోంది.

సూర్యుని వెలుతురుతో ఆశీర్వదించబడిన దేశంలో, చాలా మంది భారతీయులు విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారని మీకు తెలుసా? దీని బదులు విటమిన్ డి ఉన్న పంటలను పండించే వినూత్న మార్గాన్ని కనుగొన్న చింతల వెంకట్ రెడ్డి అనే రైతును ఇది చాలా బాధపెట్టింది.

డాక్యుమెంట్ల కోసం దరఖాస్తు చేయాలన్నా లేదా హోంవర్క్ కోసం పరిశోధన చేయాలన్నా, ప్రతిదీ కొన్ని క్లిక్ల దూరంలో ఉంది. అయితే, అందరికీ ఇంటర్నెట్ అందుబాటులో లేదు. వరల్డ్ వైడ్ వెబ్ అద్భుతాలను తన గ్రామానికి పరిచయం చేసిన ఓం ప్రకాష్ సింగ్ గురించి చదవండి.

మన్ కీ బాత్ యొక్క నాల్గవ సంపుటం మీకు ఆసక్తి కలిగించే, విషయాలను తెలియజేసే మరియు స్ఫూర్తినిచ్చే పదకొండు కొత్త కథలను అందిస్తుంది.



₹99

www.amarchitrakatha.com
ISBN 978-81-19596-10-2
9 788119 596102